# అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.20.**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 38వ డివిజన్ కృష్ణానగర్, నల్లచెరువులోని అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌లను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీ.హెచ్.సీ కి ప్రతిరోజు ఎంతమంది రోగులు వస్తున్నారు, వారికి అందిస్తున్న వైద్య సేవల పరిస్థితి ఏంటి, ఎలాంటి సమస్యలు ఎదురవుతున్నాయన్న అంశాలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి, వైద్యులను అడిగి సమగ్రంగా తెలుసుకున్నారు. హెల్త్ సెంటర్‌లో మందుల సరఫరా, శానిటేషన్ పరిస్థితులు, వైద్య పరికరాల లభ్యత వంటి అంశాలను ఎమ్మెల్యే ప్రత్యక్షంగా పరిశీలించారు. రోగులకు అవసరమైన కొన్ని మందులు లేవన్న సమాచారం రావడంతో వెంటనే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని సంప్రదించి, తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని స్పష్టమైన సూచనలు ఇచ్చారు. మలేరియా దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి వారు నిర్వహించిన కార్యక్రమాలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే గారు, దోమల నివారణ కోసం వాడే ఆయిల్ బాల్స్ అందుబాటులో లేవని గమనించి మున్సిపల్ శాఖతో సమన్వయం చేసుకొని తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగులు ప్రజల కోసం తమ సేవలను పూర్తిస్థాయిలో వినియోగించాలని, అలసత్వం కనబరిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోనని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హెచ్చరించారు. పీ.హెచ్.సీ.ల కు వచ్చిన ప్రజలు, రోగులతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ. గర్భిణీలు, బాలింతలు, శిశువులకు అవసరమైన అన్ని రకాల వ్యాక్సిన్లు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్నాయి. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా, అన్ని రకాల రోగ నిర్ధారణ పరీక్షలకు ల్యాబ్ సౌకర్యాలు కల్పించబడినందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం మా ప్రాధాన్యం.నా నియోజకవర్గంలో నిర్లక్ష్యానికి తావు ఉండదు" అని గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# భట్టిప్రోలు గ్రామంలో పొలం పిలుస్తోంది

**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు, 20:**

మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బి.బ్రహ్మారెడ్డి రైతులకు పలు సూచనలు చేశారు.వరి నారుమడి పద్ధతిలో సాగు చేసే రైతులు,నాటు వేసే ముందు ప్రధాన పొలాన్ని రెండు నుండి మూడు సార్లు వారం రోజుల వ్యవధిలో పొలాన్ని దమ్ము చెయ్యాలి ఇలా చేస్తే కలుపు మొక్కలను పూర్తిగా నాశనం చెయ్యవచ్చు అని తెలిపారు.వరి నారు వయస్సు 25 నుండి 30 రోజులు మించకుండా చూసుకోవాలి.ఈ మద్య కాలంలో పొలంలో వేసిన నారు మొదటి ఎదుగుదల బాగుంటుంది అని ఒక్కవేళ నాటు వెయ్యడం అలస్యమైనప్పుడు నారు కొనలను త్రుంచి నాటు వెయ్యాలి అని చెప్పారు.వెద పద్ధతిలో సాగు చేసే రైతులు కలుపు నివారణ కు శ్రద్ధ వహించటం ద్వారా పైరు ఎదుగుదల బాగుంటుంది అని తెలియచేశారు. మండలం లో యూరియా కొరత గురించి ప్రస్తావిస్తూ , మండలం లోని అన్నీ షాపుల్లో తనిఖీలు నిర్వహించామని చెప్పారు.ఎరువుల కొరత లేదని స్పష్టం చేశారు.రానున్న రోజుల్లో రైతుల అవసరాల మేరకు అన్నీ షాపులకు , సొసైటీలకు,రైతు సేవా కేంద్రాలకు



ఎరువుల ఇండెంట్ పెట్టడం జరిగిందని ఆయన అన్నారు.కావున రైతులు ప్రస్తుత అవసరాల మేరకు మాత్రమే ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు.ఎవరైనా ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఏ ఇ ఓలు కారంకి లక్ష్మీ ప్రసన్న,వి బుష్,టి. అఖిల,వి ఏఏ నాగూర్ వలీ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రహదారుల అభివృద్ధిని వేగవంతం చేయండి

**ఎమ్మెల్యే ఆనందబాబు సూచన**





**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు, 20**

నియోజకవర్గ పరిధిలోని రహదారులను త్వరితగతిన అభివృద్ధి చేయాలని శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అధికారులకు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని రోడ్లు మరియు భవనాల అధికారులతో గుంటూరు క్యాంపు కార్యాలయంలో గురువారం సమీక్షా సమావేశంను ఆయన నిర్వహించారు.ఈ సందర్భంగా వేమూరు నియోజకవర్గం లోని రోడ్లు,పురోగతి గురించి అధికారులు వివరాలు ఎమ్మెల్యేకు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆనంద బాబు మాట్లాడుతూ ఇంకా ప్రారంభమైన పనులను వేగంగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. టెండర్ దశలో ఉన్న పనులకు సంబందించి టెండర్లను వెంటనే పూర్తి చేసి పనులు ప్రారంభమయ్యేలా చూడాలని తెలిపారు. నియోజకవర్గం లోని ప్రధాన పనులను గుర్తించాలని వాటిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకువెళ్లి అవసరమైన నిధులు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో వేమూరు నియోజకవర్గానికి చెందిన 5 మండలాల రోడ్లు భవనాలు డి.ఈలు,ఏఈ లు మరియు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# పూటకో కట్టుకథ.. రోజుకో తప్పుడు కథనం...

# ఇదే జగన్ దినచర్య : ప్రత్తిపాటి

**ప్రజలు మర్చిపోలేని విధంగా బుద్ధిచెప్పినా.. జగన్ లోని దుష్ప్రచార.. పరనింద స్వభావం పోలేదు.**
**గత ఎన్నికల్లో ప్రజలు జగన్ ను... వైసీపీని వార్నింగ్ బెల్ తో హెచ్చరించారు. తమ వైఖరి..**
**ఆలోచనా విధానం మార్చుకోకుంటే ఈసారి ఏకంగా డెత్ బెల్ మోగిస్తారు**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 20:**

చిలకలూరిపేట: కూటమి ప్రభుత్వ రాకడ.. చంద్రబాబు పాలనా నిలకడతో జగన్ .. వైసీపీనేతలు నిత్యక్షోభతో అల్లాడిపోతున్నారు. తమలోని అక్కసు... అసూయ... అహంకారాన్ని బహిరంగపరిచే క్రమంలో ప్రభుత్వాన్ని..చంద్రబాబుని ఎలా బదనాం చేయాలన్న ఆలోచనలతో తమలో తామే రగిలిపోతున్నారు. ఆ క్రమంలోనే పూటకో కట్టుకథ... రోజుకో తప్పుడుకథనంతో తమ అనుబంధ మరియు అవినీతిమీడియాలో విషప్రచారం చేయిస్తున్నారు. ఐదేళ్ల వైసీపీప్రభుత్వ అరాచకపాలనతో విసిగివేసారిన ప్రజలు గత ఎన్నికల్లో చావుదెబ్బకొట్టినా జగన్ అతని అనుమాయుల్లో మార్పురాలేదు. వారి ఆలోచనా విధానం చూస్తుంటే ఇక ఎప్పటికీ రాదనే అనుకోవాలి. గత ఎన్నికల్లో ప్రజలు ఒక వార్నింగ్ బెల్ తో హెచ్చరించారు.. అయినా పంథా మార్చుకోకుంటే వైసీపీకి.. జగన్ కు శాశ్వతంగా డెత్ బెల్ మోగిస్తారు. చింతచచ్చినా పులుపు చావదన్నట్టు.. ప్రజలు మర్చిపోలేని పరాభవంతో బుద్ధిచెప్పినా..పరనింద, దుష్ప్రచారం చేసే బుద్ధిమాత్రం జగన్ నుంచి పోలేదు.

**అమరావతి నిర్మాణ పురోగతిని జగన్ భరించలేకపోతున్నాడు**

అసత్యాలు.. అబద్ధాల్లో నుంచి పుట్టిన వైసీపీ నుంచి నిజాలు వస్తాయనుకోవడం అత్యాశే అవుతుంది. కూటమిప్రభుత్వంలో చంద్రబాబు మార్గనిర్దేశకత్వంలో మరలా అమరావతి పనులు ఊపందుకోవడం.. రాజధానిలో రేయింబవళ్లు విరామం లేకుండా నిర్మాణపనులు కొనసాగడాన్ని జగన్.. ఆయన అనుబంధ.. అవినీతి మీడియా భరించలేకపోతోంది. ప్రజలు సంతోషంగా ఉండటాన్నే



భరించలేని జగన్.. పదికాలాలపాటు నిలిచే రాజధాని నిర్మాణమవడాన్ని హర్షిస్తాడా? అందుకే నిత్యం కళ్లలో నిప్పులు పోసుకుంటూ.. తన పేటీఎమ్ బ్యాచ్ తో సోషల్ మీడియాలో.. తన అవినీతి నాయకులతో అవినీతిమీడియాలో అమరావతిపై విషప్రచారం ప్రారంభించాడు. దేశంలో ఎక్కడ నీరు నిలబడినా..అది అమరావతిలోనే అన్నట్టు.. ఎక్కడ వరద వచ్చినా అది విజయవాడ చుట్టుపక్కలే వచ్చినట్టు.. కట్టుకథలు అల్లుతున్నాడు. మొన్నటికి మొన్న పులివెందులలో టీడీపీ రిగ్గి%ళి%గ్ చేసింద%ళి%టూ, ఎక్కడో పశ్చిమ బెంగాల్ లో జరిగిన పోలింగ్ వీడియోతో దుష్ప్రచారం చేశారు.


**సెట్లు ...సెట్టింగ్ లు వేసుకునే వారికి**
**నిజమైన అభివృద్ధి మింగుడుపడదు**

జగన్ ఎంతగా కొట్టుకులాడి.... చేతిలో అవినీతిపత్రిక.. టీవీ ఉన్నాయని బరితెగించి పరనిందలతో దుష్ప్రచారానికి పాల్పడితే మరోసారి ప్రజాగ్రహం చవిచూడక తప్పదు. గుడికి వెళ్లలేక ఇంట్లో వేంకటేశ్వరస్వామి గుడి సెట్టు... ప్రాజెక్టులు కట్టలేక హంద్రీనీవా కాలువలో నీళ్ల సెట్టింగులు వేసిన వారికి ప్రజలు మెచ్చే అభివృద్ధి ఎప్పటికీ మింగుడుపడదు. అమరావతి మునిగిందని, పోలవరం పనుల్లో నాణ్యతలేదని.. రాజధాని నిర్మాణంలో అవినీతని..హామీలు అమలు కాలేదని.. మహిళలకు బస్సులు లేవని.. పనిగట్టుకొని చేసే నిరాధార ఆరోపణలు, విద్వేషంతో కూడిన విషప్రచారం ఎప్పటికైనా తనకే ప్రమాదమని జగన్ గ్రహిస్తే మంచిది." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో సూచించారు.

# సూర్యలంకలో మూడు రోజుల బీచ్ ఫెస్టివల్

**– సెప్టెంబర్ 26, 27, 28 తేదీల్లో సాంస్కృతిక, క్రీడా, వినోద కార్యక్రమాలు**

**– సెప్టెంబర్ 27న సీఎం చంద్రబాబు**



**బాపట, పెన్ పవర్ ఆగస్టు, 20**

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లాలోని సూర్య లంక బీచ్ సెప్టెంబర్ 26, 27, 28 తేదీల్లో మూడు రోజుల పాటు బీచ్ ఫెస్టివల్‌కు వేదిక కానుంది. ఈ ఏర్పాట్లపై బుధవారం కలెక్టర్ జె. వెంకట మురళీ సమీక్ష నిర్వహించారు. పర్యాటక, సాంస్కృతిక, వినోద అంశాలను జోడించి జిల్లా ప్రత్యేకతను చాటేలా ఈ వేడుకలు ఉండాలని ఆయన సూచించారు. మూడు రోజుల పాటు సాంస్కృతిక ప్రదర్శనలు, బీచ్ క్రీడలు, సంగీత నృత్య వినోదం, ఫుడ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాలు సందర్శకులను అలరించనున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూర్యలంక బీచ్‌కు రానున్నారు. అదే రోజు రూ.97 కోట్లతో చేపట్టనున్న సూర్యలంక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే సూర్యలంక జాతీయ, అంతర్జాతీయ పర్యాటక పటంలో నిలిచిపోతుందని కలెక్టర్ ఆశా భావం వ్యక్తం చేశారు. సమీక్షా సమావేశంలో టూరిజం రీజనల్ డైరెక్టర్ లక్ష్మీ ప్రసన్న, ఇన్‌ఛార్జ్ జెసి గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియ, డిప్యూటీ కలెక్టర్ నాగిరెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, ఏవో మల్లికార్జున,మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి మిగతా అధికారులు పాల్గొన్నారు.



# నరసరావుపేటలో ఘనంగా మెగాస్టార్ పద్మ విభూషణ్ కొణిదెల చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

**నరసరావుపేట చిరంజీవి యువత ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటుచేసారు**

**చిరంజీవి యువత అధ్యక్షులు అద్దెపల్లి ఆనంద్ బాబు ఆధ్వర్యంలో, అరండల్ పేటలోని విజయ బ్లడ్ బ్యాంక్ వద్ద మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.**

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 20**

పల్నాడు జిల్లా నరసరావుపేటలో మెగాస్టార్ పద్మ విభూషణ్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు బుధవారం నాడు చిరంజీవి యువత అధ్యక్షులు అద్దెపల్లి ఆనంద్ బాబు ఆధ్వర్యంలో అరండల్ పేటలోని విజయ బ్లడ్ బ్యాంక్ వద్ద మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోటరీ క్లబ్ ఆంధ్ర రీవి జినల్ కోఆర్డినేటర్ –వాగ్దేవి విద్యాసంస్థల కార్యదర్శి రాయల శ్రీనివాసరావు విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిరంజీవి అభిమానులు సుమారు 40 మంది రక్తదానం చేశారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ – తెలుగు చలనచిత్ర పరిశ్రమలో చిరంజీవి ఒకొక్క మెట్టుగా ఎదిగి, నేడు మెగాస్టార్‌గా, పద్మ విభూషణ్‌గా, అనేక జాతీయ అంతర్జాతీయ అవార్డులు అందుకున్న మహానటుడు అని చెప్పారు. ఆయన ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుండి, తన అభిమానులను స్ఫూర్తినిస్తూ సమాజానికి మేలు చేస్తున్నారు అని అన్నారు. అంతేకాకుండా బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ స్థాపించి, కరోనా కాలంలో ఆక్సిజన్ సాయం అందించి అనేక ప్రాణాలను రక్షించిన చిరంజీవి ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయుడు అని చెప్పారు. ఆయనను అనుసరించి అందరూ రక్తదానం, నేత్రదానం చేయాలని పిలుపునిచారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత నాయకులు కృష్ణం



శెట్టి గోవిందరావు, బ్రహ్మం, గుప్తా శ్రీకాంత్, హనుమంతరావు, ధమలం కొండలు, మోదుగుల ఏమయ్యా, గొట్టిపాటి శివ, వినయ్, సయ్యద్ గౌస్, కృష్ణం శెట్టి సిద్దయ్య, బీమా సాంబయ్య, అప్పిశెట్టి పృద్వి, చింతా సుబ్బు, ముత్యాల పుల్లారావు తదితర అభిమాన సంఘ నాయకులు పాల్గొన్నారు.

# పొన్నూరు రోడ్ లో డ్రైన్, రోడ్ ఆక్రమణల తొలగింపు పై రాజీ లేదు -కమిషనర్ పులి శ్రీనివాసులు

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్ 20**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులు నిర్దేశిత గడువు మేరకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ జరిగేలా ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం కమిషనర్ ఉద్యోగనగర్, విజయపురికాలనీ, విద్యా నగర్, నవభారత్ నగర్ లలో పర్యటించి అభివృద్ధి పనులను, పొన్నూరు రోడ్ లో రోడ్, డ్రైన్ ఆక్రమణల తొలగింపుని పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డ్ ల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువు మేరకు పూర్తీ చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పనులు జరిగే సమయంలో ఎమినిటి కార్యదర్శులు తప్పనిసరిగా అక్కడే పర్యవేక్షణ చేయాలన్నారు. పార్క్ లలో పచ్చదనం పెంపుతో పాటు, వాకింగ్ ట్రాక్ ల్లో నీరు నిల్వకుండా ముందస్తు డ్రైనేజి ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పొన్నూరు రోడ్ లో డ్రైన్, రోడ్ ఆక్రమణల తొలగింపుని పరిశీలించి, ఇప్పటికే పలు దఫాలుగా ఆక్రమణదారులకు నేరుగాను, మీడియా ద్వారాను స్వచ్చందంగా ఆక్రమణలను తొలగించుకొని సహకరించాలని తెలిపామన్నారు. కాని కొందరు ఆక్రమణదారులు రోడ్లు, డ్రైన్లను యదేచ్ఛగా ఆక్రమణ చేసుకొని, ట్రాఫిక్, మురుగుపారుదలకు ఆటంకాలు కల్గిస్తున్నారన్నారు. ఆక్రమణల



తొలగింపులో రాజీ లేదని, వాటిని నూరు శాతం తొలగిస్తామని స్పష్టం చేశారు. స్వచ్ఛందంగా తొలగించుకోకుంటే జరిగే నష్టానికి వారే భాధ్యత



వహించాల్సి ఉంటుందని తెలిపారు. పర్యటనలో సిటి ప్లానర్ రాంబాబు, డిఈఈ శ్రీనివాస్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వ్యభిచార గృహాలపై పోలీసులు దాడి - ఏడుగురు అరెస్ట్



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్ట్ 20**

బాపట్ల పట్టణంలోని వివేకానంద కాలనీ, ప్యాడిసన్ పేటలో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న వ్యభిచార గృహాలపై బాపట్ల పట్టణ సీఐ రాంబాబుకు రాబడిన సమాచారం మేరకు అద్దె ఇళ్లలో వ్యభిచారం చేస్తున్నటువంటి ఇళ్లపై పట్టణ ఎస్సై విజయ్ కుమార్, ఉమెన్ ఎస్సై చంద్రావతి మరియు సిబ్బంది దాడి చేశారు. ఇందులో వ్యభిచారం చేస్తున్న నలుగురు ఆడవారిని ఒక విటుడిని మరియు వ్యభిచారం చేయిస్తున్న ఇద్దరు ఆడవారిని పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని. పట్టణ ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు.

## గ్రామాభివృద్ధి దేశాభివృద్ధి అని భావించిన రాజీవ్ గాంధీ



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 20:**

చిలకలూరిపేట : బాపూజీ కలలుగన్న సంపూర్ణ గ్రామ స్వరాజ్య సాధన కోసం పండిట్ జవహర్లాల్ నెహ్రూ పేరు మీదుగా జవహర్ రోజ్గార్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టి ఢిల్లీ నుంచి ప్రతి పల్లెకు నేరుగా నిధులు పంపించి అవినీతి రహితంగా గ్రామాభివృద్ధికి బాటలు వేసిన దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ అన్నారు. ఈ రోజు చిలకలూరిపేట కాంగ్రెస్ కార్యాలయంలో నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ అధ్యక్షతన దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ యువత భవిత దేశ భవిత అని భావించి అభివృద్ధి చేసినప్పుడే దేశ అభివృద్ధి జరుగుతుందని బలమైన విశ్వాసంతో శ్యామ్ పెట్రోడా అనే శాస్త్ర సాంకేతిక రంగం నిపుణుని ఇటలీ నుండి భారతదేశానికి రప్పించి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రవేశపెట్టడం ద్వారానే ఈనాడు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో భారతీయ యువత ఉన్నత ఉద్యోగాలు సంపాదించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాదెండ్ల మండలంలో 224 దివ్యాంగుల పింఛన్లు తొలగింపు

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 20**



నాదెండ్ల: మండలంలోని వివిధ గ్రామాలలో అనర్హతగా గుర్తించిన వారి వివరాలు చందవరం: 52 మంది , చిరుమామిళ్ల: 26 మంది , ఎండుగుంపాలెం: 7 మంది , గోరిజవోలు: 4 మంది , ఇర్లపాడు: 26 మంది , కనపర్రు: 6 మంది , నాదెండ్ల-1: 11 మంది , నాదెండ్ల-2: 14 మంది , సంక్రాంతి పాడు: 9 మంది , సాతులూరు-1: 8 మంది , సాతులూరు-2: 2 మంది , గణపవరం-1: 9 మంది , గణపవరం-2: 11 మంది , గణపవరం-3: 9 మంది , గణపవరం-4: 17 మంది , తూబాడు- 13 మంది తొలగించిన పింఛన్లను తిరిగి పొందడానికి గల మార్గం అనర్హులుగా తేలిన వారు, కొత్త మెడికల్ సర్టిఫికెట్లను వైద్యాధికారుల నుండి తీసుకొని, గ్రామ సచివాలయంలో పింఛన్ కోసం తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని ఎంపీడీవో స్వరూప రాణి తెలిపారు.

## జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో శాస్త్రీయ దృక్పథ దినోత్సవం

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 20:**

పట్టణంలోని కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో బుధవారం జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో శాస్త్రీయ దృక్పథ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక అధ్యక్షులు ధూళిపాళ వెంకట్రావు మాట్లాడుతూ మూఢ విశ్వాసాల నిరోధం కోసం ఉద్యమం చేపట్టిన పద్మశ్రీ డా నరేంద్ర అచ్యుత్ ధోబోల్కర్ వర్ధంతిని జాతీయ శాస్త్రీయ దృక్పథ దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. కార్యదర్శి అజయ్ బాబు మాట్లాడుతూ దెబోల్కర్ మరణానంతరం మహారాష్ట్ర ప్రభుత్వం మూఢ నమ్మకాల చట్టం చేసిందన్నారు. ఆయనను సైన్స్ వ్యతిరేకులు కాల్చి చంపారన్నారు. మరణానంతరం కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ అవార్డు ఇచ్చి గౌరవించిందన్నారు. తొలుత విద్యార్థులందరికీ జెవివి ప్రచురించిన శాస్త్రీయ దృక్పథం పుస్తకాలను బహుమతిగా అందజేశారు. అనంతరం విద్యార్థులకు వక్తృత్వ పోటీ నిర్వహించి బహుమతి ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర కార్యదర్శి డా.దార్ల బుజ్జిబాబు, చుక్కా విన్సెంట్ పాల్, షేక్ దాదా లాలూ సాహెబ్ సేవాసమితి అధ్యక్షులు షేక్ సిద్ధాంతి కరిముల్లా పాఠశాల ప్రిన్సిపాల్ అంజన్ రావు, పలువురు పాఠశాల టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఐక్య పోరాటాల ద్వారానే సమస్యల పరిష్కారం సాధ్యం

- ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు
- ఘనంగా జిల్లా ప్రథమ మహాసభ, జండా ఆవిష్కరణ.
- మున్సిపల్ ఉద్యోగులు కార్మికులతో పట్టణంలో భారీ ర్యాలీ



**చీరాల,పెన్ పవర్,ఆగస్టు 20**

మున్సిపల్ రంగ కార్మికులు, ఉద్యోగుల సమస్యలకు ఐక్య పోరాటాల ద్వారానే పరిష్కారం సాధ్యమని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ఉమామహేశ్వరరావు అన్నారు. బాపట్ల జిల్లా ప్రథమ మహాసభ గురువారం స్థానిక ఎస్.జె. రంగనాయకులు బాపనమ్మ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సిఐటియు జెండాను ఉమామహేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ కార్మికులు, ఉద్యోగులతో రైల్వే స్టేషన్, గడియార స్తంభం సెంటర్, కూరగాయల మార్కెట్ రోడ్, ముంతావారి సెంటర్ ప్రధాన రహదారులపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఎర్రజెండాలతో ఊరేగిన ర్యాలీ పట్టణ ప్రజల దృష్టిని ఆకర్షించింది. మహాసభలో ముఖ్య అతిథిగా మాట్లాడిన ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చాపకింద నీరులా వర్క్ ఔట్సోర్సింగ్ విధానాన్ని ముందుకు తెస్తోందని, దీని వల్ల కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కార్మికుల పోరాటానికి మద్దతు తెలిపిన కూటమి పార్టీలు, అధికారంలోకి వచ్చాక హామీలను విస్మరించి కార్మికులను మరింత ఇబ్బందుల్లోకి నెడుతున్నారని విమర్శించారు.తమ ఉద్యోగాలు శాశ్వతం చేయడం, సమాన పనికి సమాన వేతనాలు, చట్టబద్ధ సౌకర్యాల అమలు, రిటైర్మెంట్ ప్రయోజనాల హామీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన స్పష్టం చేశారు. నాటి సమ్మె కాలపు ఒప్పందాలను కూడా అమలు చేయకపోవడంతో మరోసారి ఐక్య పోరాటం తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం కార్మికుల సమస్యలను విస్మరిస్తే రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలకు సిద్ధం కావాలని ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్. మణిలాల్, ఉపాధ్యక్షులు ఎం. వసంతరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కే. సామ్రాజ్యం, సిఐటియు చీరాల పట్టణ అధ్యక్షులు ఎన్. బాబురావు తదితరులు పాల్గొని మాట్లాడారు. అలాగే అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖ ఎలిజిబెత్, ఎల్ఐసి ఐసిఇయు నెల్లూరు డివిజన్ కార్యదర్శి రామిరెడ్డి సమావేశంలో పాల్గొన్నారు. మునిసిపల్ యూనియన్ నాయకులు గేరా క్రాంతి సాగరు, దుడ్డు సామేలు, యేండ్లూరి సింగయ్య, నూతలపాటి రాజు, కట్ట కోటేశ్వరరావు శివ నాగేశ్వరరావు బండ్లురి సురేష్ జి కోటేశ్వరి బడుగు కుమారి రాజేశ్వరి ఎండ్లూరు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## - డ్రగ్స్ ముప్పు నుంచి యువతను కాపాడుదాం - జేసీ పిలుపు

- మత్తు పదార్థాలు సరఫరా చేస్తే కఠిన చర్యలు





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 20**

జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణ, నివారణ చర్యలపై సమన్వయం కోసం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి మత్తు పదార్థాల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఇన్ఛార్జ్ జాయింట్ కలెక్టర్ జీ. గంగాధర్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల ముప్పు నుంచి యువతను రక్షించడం అందరి ప్రధాన బాధ్యతగా భావించాలన్నారు. ప్రతి శాఖ ఒకే దిశలో కృషి చేస్తేనే ఫలితం వస్తుందని, పోలీసు, ఎక్సైజ్ శాఖలతో పాటు హెల్త్, ఎడ్యుకేషన్, పంచాయతీ రాజ్, సోషల్ వెల్ఫేర్ వంటి విభాగాలు కూడా చురుకుగా పనిచేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, స్కూల్-కాలేజీల్లో జాగృతి సదస్సులు నిర్వహించాలన్నారు. మత్తు పదార్థాల వ్యాప్తిని అరికట్టడంలో సామాజిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకమని ఆయన పిలుపునిచ్చారు. గుంటూరు ఇంటెలిజెన్స్ బ్యూరో అదనపు ఎస్పీ బి. ఫణిరాజు శర్మ మాట్లాడుతూ డ్రగ్స్ వ్యాప్తి యువత జీవితాలను నాశనం చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రైన్లు, బస్ స్టాండ్లు, పట్టణ శివారు ప్రాంతాల్లో పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని, గంజాయి తరలింపు, సరఫరాపై కఠిన నిఘా ఉంచాలని ఆయన ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాకు వచ్చే వలసలపై కూడా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు గ్లోరియ, చంద్రశేఖర్, రామలక్ష్మి, మేజిస్టీరియల్ సూపరింటెండెంట్ మల్లికార్జునరావు, క్రైమ్ డీఎస్పీ జగదీష్ నాయక్, బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు, ఇతర అధికారులు ఎన్జీవోలు పాల్గొన్నారు.

## ఈ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. రాచకొండ లక్ష్మయ్య .

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్.20**

ఎన్నికల ముందు ఏదైతే వాగ్దానాలు చేశారో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవి అన్ని అమలుపరస్తు ముందుకు నడుస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొప్ప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటీ మంత్రి నారా లోకేష్ బాబు ఈరోజు ఎన్నో ఇబ్బందులు వున్నా బడుగు బలహీన వర్గాల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుది. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతున్నాం. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచాడని, లక్ష్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు 2019లో ఉన్న





రూ.2లక్షల కోట్ల అప్పును2019నుండి 2024 నాటికి రూ.12 లక్షల కోట్లకు పెంచాడనిఈ సందర్భంగా జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ, ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తోందని లక్ష్మయ్య వెల్లడించారు. తల్లికి వందనం, దీపం 2.0, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఫించన్లు 3000 నుంచి 4000పెంచి పంపిణీ చేయడం ఇంకా ఎన్నో పథకాలు అమలు చేస్తున్నట్లు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య వెల్లడించారు.

## సోమేశ్వర స్వామి ఆలయం చైర్మన్‌గా బూర్లె



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 20**

పార్టీకి కష్టపడి వెన్నుదన్నుగా ఉండే నాయకులకి ఎప్పటికైనా పదవి వరిస్తుందని ఉదాహరణ గా బాపట్ల పట్టణంలోని శ్రీ గంగా పార్వతి సమేత సోమేశ్వర స్వామి ( పెద్ద శివాలయం) చైర్మన్ గా బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, బాపట్ల ఆర్యవైశ్య సంఘం నాయకులు, చాంబర్ ఆఫ్ కామర్స్ గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, రోటరీ క్లబ్ బాపట్ల సీనియర్ సభ్యులు బూర్లె రామ సుబ్బారావు.తన ఈ పదవి నియామకానికి కృషిచేసిన బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ రాజు కి ఈ సందర్భంగా రామ సుబ్బారావు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

## పారిశుధ్య విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

చిన్నకొదమగుండ్ల పంచాయతీని సందర్శించిన పల్నాడు జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వరరావు నాయక్



**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు 20**

పారిశుధ్య విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని పల్నాడు జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వరరావు నాయక్ అన్నారు. బుధవారం మాచర్ల నియోజకవర్గ పరిధిలోని కారంపూడి మండలం చిన్నకొదమగుండ్ల పంచాయతీని సందర్శించారు. అనంతరం అయన తడి చెత్త పొడి చెత్త కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. సీజన్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో కార్యదర్శులు పారిశుద్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడిఓ కాసిన్య నాయక్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## కారంపూడి మండలానికి తరలివచ్చిన పుష్ కాట్స్

**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు 20**

మండలంలోని గ్రామాలలో క్లాప్ మిత్రా ల ద్వారా ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్త ను తీసుకొని వెళ్లేందుకు మండల కేంద్రానికి పుష్ కాట్స్ కారంపూడి కి తరలి వచ్చాయి. మండల విస్తరణ అధికారి కసిన్యా నాయక్ బుధవారం వాటిని స్వాధీనం చేసుకున్నారు. కారంపూడి కి 10, ఒప్పిచర్ల 6, మిరియాల 2, లక్ష్మీపురం 1, గాదెవారిపల్లి 1, కాచవరం 1 ఇనుప రాశి పల్లి 1, వచ్చాయని తెలిపారు. మిగిలిన గ్రామాలకు కూడా పుష్ కాట్స్ వస్తాయని, గ్రామాల్లోని ప్రజలు ఎక్కడ పడితే చెత్త వేయా రాదని, తడి చెత్త పొడి చెత్త వేరు చేసి క్లాప్ మిత్రాలకు ఇచ్చేలా చూడాలని ఆయా గ్రామాల కార్యదర్శులకు సూచనలు ఇచ్చారు. క్రాప్ మిత్ర లు సేకరించిన చెత్త ను సంపద సృష్టి కేంద్రాలకు తరలిస్తారని తెలిపారు.



# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ని కలిసిన టీడీపీ ఫ్లోర్ లీడర్ నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు

**పల్నాడు రహదారి ప్రాజెక్టులపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి విన్నపం చేసి పల్నాడు ప్రాంతంలోని ప్రధాన రహదారుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరిన ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు**





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 20**

టీడీపీ ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు ఢిల్లీలో బుధవారం నాడు కేంద్ర రహదారి రవాణా – జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ – కొండమోడు, పేరేచర్ల వరకు 167% జాతీయ రహదారి (4 వరసలుగా) నిర్మాణానికి అన్ని అనుమతులు వచ్చాయని, అయితే పనుల్లో గణనీయమైన పురోగతి కనిపించడం లేదని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే పనులు వేగవంతం చేసేలా కేంద్ర మంత్రి చొరవ చూపాలని కోరారు. చిలకలూరిపేట – నెకరికల్లు జాతీయ రహదారి ప్రాజెక్టుకు (ఎల్ఓఏ లెటర్ అఫ్ అవార్డు) ఇంకా జారీ కాలేదని, అంతేకాకుండా నరసరావుపేట బైపాస్ ప్రభావిత రైతులు మెరుగైన పరిహారం కోసం హైకోర్టును ఆశ్రయించడంతో మధ్యంతర స్టే ఆదేశాలు వచ్చినట్లు తెలిపారు. దీని వలన (సి ఏ ఎల్ ఏ) అవార్డులు ఇవ్వలేకపోవడంతో ప్రాజెక్టు నిలిచిపోయిందని, దీనికి తక్షణ పరిష్కారం అవసరమని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు విన్నవించారు. ఈ రెండు ప్రాజెక్టులు ప్రాంతీయ అభివృద్ధికి అత్యంత కీలకమని, కేంద్ర మంత్రిత్వ శాఖ తక్షణ జోక్యంతో సమస్యలు పరిష్కరించి, పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ రహదారి ప్రాజెక్టులు పూర్తవ్వడం ద్వారా కనెక్టివిటీ మెరుగుపడి, ట్రాఫిక్ రద్దీ తగ్గి, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ఊతం లభిస్తుంది అని అన్నారు.

## మంత్రి అచ్చన్నాయుడుని కలిసిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట రొంపిచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్‌లు మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధికి ప్రతిపాదనలు**





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 20**

నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు నూతనంగా నియమితులైన నరసరావుపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనాటి శ్రీనివాసరావు, రొంపిచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ మొండితోక రాణి రామారావులతో కలిసి బుధవారం విజయవాడలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చయ నాయుడును వారి స్వగృహంలో కలిసి, ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరైనందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరు మార్కెట్ యార్డుల అభివృద్ధి కోసం ప్రతిపాదనలను మంత్రికి సమర్పించారు. నరసరావుపేట మార్కెట్ యార్డ్ కోసం రూ. 3.80 కోట్లతో ప్రతిపాదనలు సమర్పించగా, ఇందులో చైర్మన్ కార్యాలయ భవన నిర్మాణం, గోడౌన్ల మరమ్మతులు, షాపింగ్ కాంప్లెక్స్ మరమ్మతులు ఉన్నాయన్నారు. రొంపిచర్ల మార్కెట్ యార్డ్ కోసం రూ. 2 కోట్లతో ప్రతిపాదనలు అందించారు, ఇందులో పశువుల సంత ఏర్పాటు, ప్లాట్ఫారం నిర్మాణం, ప్రహరీ గోడ నిర్మాణం ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు నరసరావుపేట నియోజకవర్గానికి నిధులు ఇచ్చి సహకరించాలని మంత్రి అచ్చన్నాయుడుని కోరారు. మంత్రి అచ్చన్నాయుడు సానుకూలంగా స్పందిస్తూ ఈ అభివృద్ధి పనుల కోసం త్వరలో నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారన్నారు.

## ఏపీ డీజీపీని కలిసిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**కూటమి ప్రభుత్వంపై సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి కోరిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 20**

నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) హరీష్ కుమార్ గుప్తా ని బుధవారం మంగళగిరిలోని రాష్ట్ర పోలీస్ హెడ్క్వార్టర్స్‌లో కలిశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) కార్యకర్తలు మరియు నాయకులపై నమోదైన అక్రమ కేసులను తొలగించాలని డాక్టర్ చదలవాడ అరవింద బాబు కోరారు. అలాగే సోషల్ మీడియా వేదికల ద్వారా ఉమ్మడి కూటమి (టీడీపీ, జనసేన, బీజేపీ) ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకుంటామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ భారతదేశంలో శాంతి భద్రతల విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండో స్థానంలో నిలిచినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల విడుదలైన ఇండియా జస్టిస్ రిపోర్ట్ 2025లో ఆంధ్రప్రదేశ్ 6.32/10 స్కోరుతో పెద్ద రాష్ట్రాలలో 2వ స్థానం సాధించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ విజయం రాష్ట్రంలో చట్టం, శాంతి భద్రతలను పటిష్టం చేయడంలో ప్రభుత్వం మరియు పోలీసు శాఖ చేస్తున్న కృషిని యానాలేనిది అని అన్నారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా గతంలో కూడా సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలపై కఠిన చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు అని అన్నారు. 2024 జూన్‌లో ఆయన ఇచ్చిన ఒక ప్రకటనలో, ఓట్ల లెక్కింపు సమయంలో సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు చేసే వారిపై ఐటీ చట్టం కింద కేసులు నమోదు చేయడంతో పాటు, రౌడీ షీట్లు తెరవడం, పీడీ యాక్ట్ వంటి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అని అన్నారు. ఈ సమావేశం రాష్ట్రంలో చట్టం, శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడంతో పాటు, రాజకీయ అసత్య ప్రచారాలను అరికట్టడంలో పోలీసు శాఖ తీసుకునే చర్యలకు సంబంధించిన చర్చలకు కీలకమైనదిగా భావిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే తో పాటు కొంతమంది టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శక్తి యాప్, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, మహిళా చట్టాలు, డ్రగ్స్ వలన కలిగే ముప్పు తదితర అంశాల గురించి అవగాహన కల్పించిన అధికారులు





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 20:**

బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు బుధవారం జిల్లా వ్యాప్తంగా తమ పరిధిలోని పాఠశాలలు/కళాశాలల్లో విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. శక్తి యాప్ వలన ఉపయోగాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలు, మహిళా సంబంధిత చట్టాలు, డ్రగ్స్ వలన కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల అభ్యున్నతికి, ఉన్నతమైన లక్ష్యాలను సాధించడానికి తగిన మెళకువలను సూచించారు. ఈ అవగాహన కార్యక్రమాల్లో పోలీస్ అధికారులు ప్రధానంగా శక్తి యాప్ గురించి విద్యార్థులకు వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలు తక్షణం పోలీస్ సహాయం పొందేందుకు శక్తి యాప్ ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. యాప్‌లో బటన్‌ను నొక్కితే స్థానిక పోలీస్ కంట్రోల్ రూమ్ కు సమాచారం వెళ్లడంతో దగ్గరలో ఉన్న పోలీసులు సహాయం అందిస్తారని తెలిపారు. ప్రస్తుత కాలంలో యువత సోషల్ మీడియా, మొబైల్ యాప్స్, ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలను విస్తృతంగా వినియోగిస్తున్నారని, ఈ నేపథ్యంలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయనే విషయాన్ని విద్యార్థులకు తెలియజేశారు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారం, పాస్‌వర్డ్‌లు ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. ఎలాంటి సైబర్ వేధింపులు ఎదురైన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు, లేదా 1930 నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. మహిళలు/బాలికల పై జరిగే వేధింపులు, లైంగిక దాడుల నుండి ప్రస్తుత చట్టాలు ఏవిధంగా రక్షణ కల్పిస్తాయో వివరించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలపై ప్రత్యేకంగా చర్చించారు. డ్రగ్స్ కారణంగా విద్యార్థుల ఆరోగ్యం, మానసిక స్థితి, విద్యా భవిష్యత్తు అన్నీ నాశనం అవుతాయని హెచ్చరించారు.

## నాలుగు చోట్ల నూతన విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మించాలి -ఎమ్మెల్యే నసీర్





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్.20**

గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రతి సమస్యకూ శాశ్వత పరిష్కారం దిశగా ఎమ్మెల్యే నసీర్ తీవ్ర కృషి చేస్తున్నారు. దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలను వేధిస్తోన్న మురుగు, విద్యుత్ వంటి సమస్యల పరిష్కారానికి ముందడుగు వేశారు. ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే నసీర్ బుధవారం వెలగపూడి సచివాలయంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను ప్రత్యేకంగా కలిశారు. నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల గురించి వినతిపత్రం అందజేశారు. స్థానిక పొత్తూరివారితోట, మణిపురం బ్రిడ్జి వద్ద, రాజీవ్ గృహకల్ప, శారదా కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వివరించారు. 40 ఏళ్ల క్రితం ఆర్ డీఎస్ఎస్ పథకం కింద ఫేజ్-1 విద్యుత్ లైన్లు నిర్మించారని, ప్రస్తుతం ఇవన్నీ శిథిలావస్థకు చేరాయని తెలిపారు. అప్పటికీ ఇప్పటికీ జనాభా పెరగడంతో విద్యుత్ వినియోగం పెరిగిందని చెప్పారు. ఈ కారణంగా తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని, ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ పొత్తూరివారితోట, మణిపురం బ్రిడ్జి వద్ద, రాజీవ్ గృహకల్ప, శారదా కాలనీ ప్రాంతాల్లో ఫేజ్-3 నూతన సబ్ స్టేషన్లు నిర్మించాలని కోరారు. తద్వారా విద్యుత్ అంతరాన్ని నివారించవచ్చని మంత్రి గొట్టిపాటి రవి దృష్టికి తీసుకొచ్చారు. అదే విధంగా విద్యుత్ వైర్లు కూడా శిథిలావస్థకు చేరుకున్నాయని, దీంతో తరచూ తెగిపడిపోతున్నాయని తెలిపారు. వీటిని కూడా మార్చాలని కోరారు. ఆయా సమస్యల పరిష్కారంపై మంత్రి గొట్టిపాటి సానుకూలంగా స్పందించారు.

## పేట మండలం విద్యార్థులకు హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 20:**

చిలకలూరిపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ ఆదేశాలు మేరకు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ (దిశ) పర్యవేక్షణలో ఈ రోజు పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం పోతవర గ్రామం కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయం మరియు జూనియర్ కళాశాల నందు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ విద్యార్థులకు ఇంటెన్సిఫైడ్ ఐ ఈ సి క్యాంపెయిన్ 2025 ద్వార ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో ఐసీటీసి కౌన్సిలర్ యం హనుమంతురావు మాట్లాడుతూ యువకులకు హెచ్ఐవి ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని అలాంటి వారిని ప్రేమతో ఆదరించాలని వారిపై చిన్నచూపు వివక్షత చూపరాధని వివరించారు తరువాత హెచ్ఐవి ఎయిడ్స్ అంటే ఏమిటి ఎన్ని విధాలుగా వస్తుంది రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి మరియు యాంటీ రిట్రో వైరల్ తెరఫీ మందులు గురించి వివరించారు అదేవిధంగా విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్కూల్ హెచ్ ఎం షేక్ అశ్రీఫ్నిషా, ఎ యన్ యం ముంతాజ్ భేగం, లావణ్య జోనల్ సూపర్వైజర్ బి నాగేశ్వరావు ,క్లస్టర్ లింక్ వర్కర్ యం మెర్సీ మరియు స్కూల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ముస్లిం ఐక్య వేదిక మీడియా సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జమాలుల్లాహ్ షేక్

**గూడూరు, పెన్ పవర్, ఆగస్టు 20:**

ముస్లిం ఐక్య వేదిక మీడియా సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గూడూరుకు చెందిన షేక్ జమాలుల్లాహ్ ఎంపికయ్యారు. ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర అధికార ప్రతినిధులు సయ్యద్ ఖలీల్ అహ్మద్, షౌకత్, రాష్ట్ర సమన్వయ కర్త ఎస్ఎం. రషీద్ చేతులమీదుగా బుధవారం తిరుపతిలో నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్బంగా ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ మైనారిటీల సమస్యలపై స్పందించే జమాలుల్లా ముస్లిం ఐక్య వేదిక కుటుంబంలో సభ్యుడు కావడం సంతోషంగా ఉందన్నారు. వేదిక బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ముస్లిం ఐక్య వేదిక మీడియా సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన జమాలుల్లాహ్ షేక్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల హక్కుల సాధనకు, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య వేదిక తిరుపతి జిల్లా అధ్యక్షులు నిజాముద్దీన్, గూడూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆర్ఎస్కే. జీలాని బాషా తదితరులు ఉన్నారు.

# తర్వాత ఎలాంటి బిల్డింగ్ పర్మిషన్స్ ఇవ్వరు

**అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరణ చేసుకోండి -కమిషనర్ పి శ్రీహరి బాబు**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 20:**

చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరి బాబు మీడియాతో మాట్లాడుతూ అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం ఒక మంచి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. దీనిని లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ ఆర్ ఎస్) అంటారని, దీనికి సంబంధించిన జీవో ఎంఎస్ నెంబర్ 134, తేదీ 26/07/2025న జారీ అయిందని ఆయన వివరించారు.

**పథకం యొక్క ముఖ్యాంశాలు**

26/07/2025 లోపల వేసిన లేఅవుట్‌లలో, కనీసం ఒక్క రిజిస్ట్రేషన్ అయినా జరిగి ఉంటే, వాటిని రెగ్యులరైజ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. సాధారణంగా ఓపెన్ స్పేస్ లేకపోతే 14% అపరాధ రుసుము కట్టాల్సి ఉంటుంది. ఈ పథకం కింద 7% అపరాధ రుసుము కడితే సరిపోతుంది. లాండ్ కన్వర్షన్ చార్జీలు, ఇతర డాక్యుమెంట్లు ఉన్నవారు ఆన్‌లైన్‌లో లేదా ఎల్‌టిపి ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ పథకానికి మూడు నెలల సమయం ఇచ్చారు. జూలై 1 నుంచి సెప్టెంబర్ 30 లోపు దరఖాస్తు చేసుకోవాలి. 45 రోజుల లోపు పూర్తి రుసుము చెల్లిస్తే 10% రాయితీ, 46 నుంచి 90 రోజుల లోపు చెల్లిస్తే 5% రాయితీ ఇస్తారు.

**రెగ్యులరైజేషన్ వల్ల ప్రయోజనాలు :**

భవన నిర్మాణ అనుమతులు, విద్యుత్, నీటి సరఫరా, డ్రైనేజీ వంటివి ప్రభుత్వం కల్పిస్తుంది. అనుమతించబడిన లేఅవుట్‌లలో బ్యాంక్ రుణాలు సులభంగా లభిస్తాయి. భవిష్యత్తులో లావాదేవీల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఇండివిజువల్ ప్లాట్లను కూడా రెగ్యులరైజ్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ప్రజలు రెగ్యులరైజ్ చేయబడిన లేఅవుట్లలో మాత్రమే ప్లాట్లను కొనుక్కోవాలని, అనధికారిక లేఅవుట్లలో కొని నష్టపోకూడదని విజ్ఞప్తి చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు త్వరగా ఈ పథకం కింద తమ లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవాలని ఆయన కోరారు. సెప్టెంబర్ తర్వాత ఎలాంటి బిల్డింగ్ పర్మిషన్స్ ఇవ్వబడవని హెచ్చరించారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# రెక్కీ నిర్వహించింది ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డిని అంతమొందించడానికే.

# అనుమతి లేకుండా ప్రైవేట్ స్థలాల్లో డ్రోన్‌ల వినియోగం తప్పు కాదా?



**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ ) ఆగస్టు 20**

అన్నవరం క్వారీ వద్ద మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అనుచరులు రెక్కీ నిర్వహించింది కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ని అంతమొందించడానికేనని తెలుగుదేశం, బీజేపీ, జనసేన నాయకులు తెలిపారు. బుధవారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి, బిజెపి, జనసేన నేతలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నవరంలోని క్వారీ వద్దకు ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి వస్తున్నారన్న సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే అనుచరులను, ఇంటి మనుషులను, రౌడీ షీటర్ లను పురమాయించి డ్రోన్ల సాయంతో వెతకడం ప్రారంభించారని అన్నారు. ఎమ్మెల్యే ఎక్కడున్నాడో తెలిస్తే దాడి చేయడానికి సులభం అవుతుందని డ్రోన్లను వాడటం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే సిబ్బంది డ్రోన్లను కనిపెట్టి వారిని అడ్డుకోవడం జరిగిందని తెలిపారు. వారిని అడ్డుకొని పోలీసులకు సమాచారం అందించడం జరిగిందని, పోలీసులకు కొందరు దొరకగా, మరికొందరు పారిపోవడం జరిగిందన్నారు. మైనింగ్ తవ్వకాలను తెలుసుకోవడానికి డ్రోన్ వినియోగించామని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి చెప్పటం హాస్యాస్పదమన్నారు. అనుమతి లేకుండా ప్రైవేట్ స్థలాల్లో డ్రోన్ల వినియోగం తప్పు కాదా? అని ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వంలో దాడులు, దోపిడీ తప్ప మరేమి లేదన్నారు. ఎన్టిఆర్ విగ్రహం కూల్చి వేత నుండి అమృత్ పైలాన్ విధ్వంసం వరకు అన్నీ కూల్చివేతలేనన్నారు. గ్రావెల్, ఇసుక దోపిడీ తప్ప గతంలో అభివృద్ధి లేదన్నారు. గంజాయి వనంగా కావలి ని మార్చేశారని అన్నారు. ప్రస్తుతం ఏడాది లోనే ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక ఆయనపై హత్యాయత్నానికి ఒడిగట్టారని అన్నారు. దళితులను మాజీ ఎమ్మెల్యే పావుగా వాడుకుంటున్నారని, దళితులను కేసుల్లో ఇరికిస్తూ ఆయన మాత్రం హాయిగా నిద్రిస్తున్నారని తెలిపారు. హత్యాయత్నానికి పూనుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని కావలిలో ప్రశాంత వాతావరణ నెలకొనేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ తట్టపర్తి వాసు, తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం, కండ్లగుంట మధుబాబు నాయుడు, తిరివీధి ప్రసాద్ దావులూరు దేవకుమార్, ఎల్లంటి వెంకటేశ్వర్లు, జనిగర్ల మహేంద్ర యాదవ్, జనసేన కావలి పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి విటల్, బీజేపీ జిల్లా నాయకులు బెల్లంకొండ మాల్యాద్రి, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మిదొడ్డి చెరువు పరివాహక ప్రాంతాన్ని పరిశీలించిన డిఆర్ఓ

### చెరువులో అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఆదేశం





**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 20**

పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని బొమ్మిదొడ్డి చెరువు పరివాహక ప్రాంతాలను బుధవారం జిల్లా రెవిన్యూ అధికారి మోహన్ కుమార్ బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చెరువు ప్రక్కన అక్రమాలను తొలగించాలని కమిషనర్ రమణారెడ్డికి సూచించారు.చెరువు పరివాహక ప్రాంతపు ప్రదేశంలో ఎలాంటి కట్టడాలు ఉన్నా తొలగించాలని,ముంపు ఏర్పడితే పరిస్థితి మరోలా ఉంటుందని కొంత మందిని హెచ్చరించారు. అక్రమంగా నిర్మించిన కట్టడాల వైపు పరిశీలిస్తూ,నిర్మాణాలు జరిపిన వారిని హెచ్చరిస్తూ,పలు సూచనలతో కూడిన అవగాహన కల్పించారు. ఆదేశాలను ఖాతరు చేయని వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.కావున అక్రమంగా ప్రభుత్వ ఆస్తులపై ప్రవేశిస్తే కఠిన చర్యలు తప్పవని, హెచ్చరించారు.ఇందులో ఆయన వెంట మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి,తసీల్దార్ ఇన్బనాథన్ మరియు మున్సిపల్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కుప్పంలో డిజిటల్ నర్వ్ సెంటర్ పరిశీలించిన జిల్లా కలెక్టర్




**చిత్తూరు,పెన్ పవర్,ఆగస్టు 20**

కుప్పంలో డిజిటల్ నర్వ్ సెంటర్ను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పరిశీలించారు. బుధవారం రాష్ట్రంలో తొలిసారిగా కుప్పంలో ఏర్పాటైన డిజిటల్ నర్వ్ సెంటర్ పనితీరును జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సాంకేతికత వినియోగించడంతో వ్యాధులను ముందుగానే గుర్తించి చికిత్స తీసుకోవచ్చన్నారు. తద్వారా ప్రభుత్వం ప్రజలపై ఆర్థికభారం తగ్గుతుందన్నారు. ఈ కేంద్రం ద్వారా కుప్పం నియోజకవర్గ పరిధిలోని 13 పీహెచ్ సిలు,92 గ్రామీణ ఆరోగ్య కేంద్రాలను అనుసంధానం చేయడం జరిగిందని తెలిపారు. వ్యక్తిగత వైద్యరికార్డుల ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉండేలా ఈకేంద్రం సేవలందించనుందని రోగుల కన్సల్టెన్సీ సేవలను ఆయన పరిశీలించారు. డిజిటల్ నర్వ్ సెంటర్ నందు జిల్లా కలెక్టర్ హాజరు రిజిస్టర్ ను పరిశీలించి,ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని, డాక్టర్లు ఏ సమయానికి వస్తున్నారు ఎప్పుడు వెళ్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు.డాక్టర్లు అందు బాటులో ఉండి సెలవు రోజుల్లో కూడా హాజరుకావాలని,సెలవు రోజు హాజరైన డాక్టరుకి ప్రత్యాహ్నంగా ప్రత్యాయంగా ఇంకో రోజు సెలవు తీసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ నరు సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల పెన్షన్లు తొలగించొద్దు

**శ్రీకాళహస్తి పెన్ పవర్ , ఆగస్టు 20 :**

వికలాంగుల పెన్షన్లు తొలగించొద్దని కెవిపిఎస్ జిల్లా నాయకులు సంక్రాంతి వెంకటయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో బుధవారం కెవిపిఎస్, డప్పు కళాకారుల సంఘం జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఓవైపు పెన్షన్ నగదు పెంచామంటూనే మరోవైపు తొలగింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అన్యాయమని వెంకటయ్య అన్నారు. వికలాంగులకు సామాజిక భరోసా పెన్షన్ పేరుతో నెలకు రూ.6 వేలు ఇవ్వడం ఇష్టం లేక చంద్రబాబు ప్రభుత్వం వికలత్వ పర్సెంటేజీలు పేరు చెప్పి అన్యాయంగా తొలగింపు కార్యక్రమానికి దిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ నెలకు జిల్లా వ్యాప్తంగా 30 వేల మంది వికలాంగులు తమ పెన్షన్ హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదేంటని అడిగిన వికలాంగులకు మళ్లీ సదరం క్యాంపుకు వెళ్లి ధ్రువీకరణ పత్రాలు తెచ్చుకోండంటూ ఉచిత సలహాలివ్వడం అన్యాయమని వాపోయారు. వికలాంగులు మళ్లీ సదరం క్యాంపు నుంచి ధ్రువీకరణ పత్రాలు పొందాలంటే కనీసం ఆరు నెలల సమయమైనా పడుతుందని వివరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రద్దయిన పెన్షన్లను పునరుద్ధరించాలని కోరారు. లేకుంటే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పెంచలయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేణు తదితరులు పాల్గొన్నారు.




# రేణిగుంట సబ్‌డివిజన్‌లో డ్రోన్ కెమెరాలతో బీట్




**తిరుపతి/పెన్ పవర్/ఆగస్టు 20**

జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు రేణిగుంట సబ్‌డివిజన్‌లో డ్రోన్ కెమెరాలతో బీట్ నిర్వహించబడింది. రేణిగుంట సబ్‌డివిజన్ పరిధిలో మెర్లపాక, బండారుపల్లె, ముసలిపేడు, కందాడు, రామలింగాపురం ప్రాంతాల్లో ఈ బీట్లు నిర్వహించారు. ముసలిపేడు గ్రామ పొలాల్లో గుంపుగా కూర్చుని పేకాట ఆడుతున్న వారిని డ్రోన్ కెమెరా గుర్తించింది. ఈ నేపథ్యంలో, స్థానిక ఏర్పేడు పోలీసులు సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ – డ్రోన్ కెమెరా ఇన్‌చార్జ్ వినోద్ కుమార్ గారి పర్యవేక్షణలో 10 మంది పోలీసు సిబ్బందితో కలిసి పేకాట శిబిరంపై దాడి చేశారు. పేకాట ఆడుతున్న ప్రాంతానికి వెళ్తున్న సమయంలో మూడు ప్రదేశాలలో పేకాట నిర్వాహకులకు ఇన్‌ఫార్మర్లు ఉన్నట్లు గుర్తించి, వారిని ముందుగా అదుపులోకి తీసుకున్నారు. ఆ తరువాత, పొలాల వద్దకు వెళ్తున్న పోలీసులను చూసి పేకాట ఆడుతున్నవారు పరుగులు తీశారు. అయితే, పోలీసులు చాకచక్యంగా వెంటాడి 11 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.2,36,740 నగదు, 12 సెల్‌ఫోన్లు, నాలుగు బైకులు స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతున్న వారిలో తిరుపతికి చెందిన ఇద్దరు, కడప జిల్లాకు చెందిన ఐదుగురు, అన్నమయ్య జిల్లా రాజంపేటకు చెందిన ఇద్దరు, కోడూరుకు చెందిన ఒకరు, కలకడకు చెందిన ఒకరుగా గుర్తించారు. వీరందరిని ఏర్పేడు పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. మిగిలిన తొమ్మిది మందిని పట్టుకునే ప్రయత్నం కొనసాగుతోంది. తిరుపతి జిల్లాలో ఎక్కడైనా పేకాట నిర్వహించినా, పేకాట ఆడిన వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా 10 డ్రోన్ కెమెరాలతో ప్రతి డివిజన్‌లో పగలు, రాత్రి బీట్లు ఏర్పాటు చేసి, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న నిర్మానుష ప్రాంతాలపై నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు.

## గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ సుడిగాలి పర్యటనలు



**గూడూరు, పెన్ పవర్ ఆగస్టు 20**

కోట మండల పరిధిలో శాసన సభ్యుడు పాశిం సునీల్ కుమార్ పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. తిన్నెలపూడి గ్రామంలో పురిని శ్రీనివాసులు – శ్రీమతి సుబ్బమ్మ దంపతుల కుమారుని వివాహ రిసెప్షన్‌లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అదే మండలంలోని చెందోడు గ్రామంలో ఇటీవల మరణించిన పార్టీ కార్యకర్త, బూత్ కన్వీనర్ ధనంజయ మాతృమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం మద్దాలి గ్రామంలో స్వర్గస్తులైన పార్టీ కార్యకర్త కాకాని రమణయ్య ఉత్తరక్రియలకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

## రైల్వే పరంగా బిట్రగుంటను అభివృద్ధి చేయండి..

**బోగోలు పెన్ పవర్ ఆగస్టు 20**

సాధారణ తనిఖీల్లో భాగంగా బిట్రగుంట రైల్వే స్టేషన్ కు విచ్చేసిన విజయవాడ డివిజనల్ మేనేజర్ మోహిత్ సోనాంకి స్వాగతం పలికిన బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నూరుద్దీన్. బిట్రగుంట లోని రైల్వే సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. బిట్రగుంట రైల్వే స్టేషన్ లో జన శతాబ్ది మరియు ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్ లకు హాల్టింగ్ కల్పించాలని కోరారు. కరోనా సమయంలో ఆగిపోయిన రైళ్లకు క్రూ చేంజింగ్ ( రైలు డ్రైవర్లు గార్డ్లు డ్యూటీ మారే ప్రక్రియ బిట్రగుంట్ల ఉండడం ) కారణంతో అనధికారికంగా ఆగుతున్న రైళ్లను అధికారికంగా స్టాపింగ్ ఇస్తే బిట్రగుంట రైల్వే స్టేషన్ యొక్క ఆదాయం పెరుగుతుందని బిట్రగుంట లో ఉన్నటువంటి 600 ఎకరాల రైల్వే స్థలాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ తరఫున వినతి పత్రాన్ని సమర్పించారు. సానుకూలంగా స్పందించిన డిఆర్ఎం బిట్రగుంటకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. బిట్రగుంట రైల్వే స్టేషన్ లో స్టేషన్ మాస్టర్ కార్యాలయం, క్రూ చేంజింగ్ డిపో, రన్నింగ్ రూమ్, వివిధ విభాగలను తనిఖీలు నిర్వహించారు. రన్నింగ్ రూమ్ వద్ద చెట్లను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షులు షేక్ నూరుద్దీన్, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి పులివెందుల గోవిందరాజులు మరియు నూకసాని శ్రీనివాసులు, జై భీమ్ అంబేద్కర్ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల రవిచంద్ర అభివృద్ధి కమిటీ సభ్యులు జలీల్, అహ్మద్ బాషా, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# మా కడుపులు కొట్టొద్దు...రోడ్డున పడేయొద్దు

## విన్ టెక్ పరిశ్రమ వద్ద ఉద్యోగుల ఆందోళన



**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 20**

ఉత్పత్తి..ఉపాధి..ఆర్థిక స్వావలంబన పేరిట పురుడు పోసుకుంటున్న కార్పొరేట్ పరిశ్రమల అసలు రంగు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. పరిశ్రమ యాజమాన్యాల మోసాలను గుర్తిస్తున్న ఉద్యోగులు, కార్మికులు ఆందోళన బాటపడుతున్నారు. మొన్న కార్బన్ – నియో లింక్ పరిశ్రమ యాజమాన్య మోసానికి వ్యతిరేకంగా కార్మికులు ఆందోళన బాట పట్టగా తాజాగా విన్ టెక్ ఎలక్ట్రానిక్ పరిశ్రమ ఉద్యోగులు రోడ్డెక్కారు. బుధవారం సాయంత్రం పరిశ్రమ ఎదుట బైఠాయించి మా కడుపులు కొట్టొద్దు.. రోడ్డున పడేయొద్దంటూ నినాదాలు చేశారు. బాధిత ఉద్యోగుల కథనం మేరకు.. తిరుపతి– రేణిగుంట ఇండస్ట్రియల్ కారిడార్ కు అనుబంధంగా నెలకొల్పిన విన్ టెక్ ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమ–1, 3లలో 200 మంది ఉద్యోగులు, 2 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. అయితే పరిశ్రమ లాభాల్లో నడుస్తున్న వేళ ఈ ఏడాది ఏప్రిల్ లో లక్సేర్ కంపెనీతో వింటెక్ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. కార్మికులు, ఉద్యోగుల తో పాటు ఆస్తులు, ముడి సరుకును బేరానికి పెట్టింది. జూన్ 10వ తేదీన అగ్రిమెంట్ ను కుదుర్చుకోగా, జూలై 2వ తేదీన లక్సే ర్ కంపెనీ యాజమాన్యం మీరంతా ఇకపై మావాలంటూ ప్రకటన విడుదల చేసింది. జూలై 31వ తేదీన లాకౌట్ చేస్తున్నట్లుగా ప్రకటిస్తూ లక్సేర్ యాజమాన్యం కార్మికులు, ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. ఈ క్రమంలో 2 వేల మంది కార్మికులను విధుల నుంచి తొలగించగా, 200 మంది ఉద్యోగులను మాత్రం యధాతథంగా ఉంచింది. అయితే పరిశ్రమలో ఉత్పత్తులు జరగకున్నా వింటెక్ పరిశ్రమే ఉద్యోగులకు వేతనాలు చెల్లించింది. ఆగస్టు నెల కూడా తామే వేతనాలు చెల్లిస్తామంటూ హామీ ఇచ్చింది. సెప్టెంబరు నెల నుంచి మీ బాధ్యత మాది కాదంటూ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా ఇటీవల విన్ టెక్ పరిశ్రమపై జీఎస్టీ దాడులు జరగడంతో కేంద్రానికి రూ. 250 కోట్లు ఎగ్గొట్టడంతో పరిశ్రమ విశ్వసనీయత దెబ్బతిందనీ, కొనుగోళు జరగలేదని లక్సేర్ తెలిపింది. అందుకే తమ ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నామనీ, మీరు మరో దారి చూసుకోవాలంటూ ఉద్యోగులకు తేల్చి చెప్పింది. అంతేకాకుండా ప్లాంట్–1లో ఉన్న ముడి సరుకును బయటకు తరలించింది. దీంతో ఉద్యోగులంతా తిరగబడ్డారు. మా ఉద్యోగాలకు భద్రత కల్పించాలంటూ రోడ్డు ఎక్కడం గమనార్హం.

**ఉద్యోగులను కొనసాగించాలి:సీఐటీయూ**

విన్ టెక్(లక్సేర్) పరిశ్రమ వద్ద ఆందోళన చేపడుతున్న ఉద్యోగులను సిఐటియు నాయకులు పరామర్శించారు. వారికి మద్దతుగా నిలబడ్డారు. ఒప్పందం మేరకు లక్సేర్ కంపెనీ ఉత్పత్తులను ప్రారంభించాలనీ, ఉద్యోగులను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లాకౌట్ నేపథ్యంలో ఉపాధి కోల్పోయిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సూచించారు. లేకుంటే ఆందోళన తప్పదని హెచ్చరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం, జయచంద్ర, మునిరాజా, కరిముల్లా, సెల్వం తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పై కేసు నమోదు

## -వివరాలు వెల్లడించిన డిఎస్పి శ్రీధర్




**కావలి :పెన్ పవర్ :-(ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 20**

కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని హత్య చేయాలనే ఉద్దేశంతో జలదంకి మండలం అన్నవరం క్వారీ వద్ద రిక్కీ నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులు వారిని పంపించిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పై గురు రాఘవేంద్ర క్రషర్స్ లో పనిచేస్తున్న సూపర్వైజర్ ఏడుకొండలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జలదంకి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. బుధవారం కావలి డిఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ కేస్ కు సంబంధించి వివరాలను డిఎస్పి పి శ్రీధర్ వెల్లడించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలదంకి మండలం అన్నవరం క్వారీ వద్ద ఎమ్మెల్యే రాకను డ్రోన్ తో గుర్తించి కత్తులు, రాళ్లతో, హత్య చేయాలని మాజీ ఎమ్మెల్యే ప్రణాళిక వేసినట్లు డిఎస్పి వెల్లడించారు. ఈ కేసులో %జు%1 ఇస్సారపు వేణు, 2 గొల్ల వినోద్ కుమార్, 3 దామెర్ల శ్రావణ్ కుమార్, 4 ఆత్మకూరు రాజేష్, 5 రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇందులో వేణు, గోళ్ళ వినోద్, ను జమ్మలపాలెం వద్ద అరెస్టు చేసినట్లు మిగతా వారి కోసం ప్రత్యేక టీములు ఏర్పాటు చేసి గాలిస్తున్నామని త్వరలో పట్టుకుంటామని వెల్లడించారు.